**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.17.08-2018.**

# <u>కారును అజాగ్రత్తగా నడిపి బైకును డీకొట్టిన కేసులో కారు డ్రైవర్‌కు జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెం.483/2018 సెక్షన్ 337 ఐ.పి.సి** కేసులో నిందితుడు అయిన గుంటూరు జిల్లా, కె.వి.పి కాలనీకి చెందిన షేక్ రెహెమతుల్లా(22)కు ది.17.08.2018న 2వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పున్నందున నిందితునికి రూ.500/- జరిమాని విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి గుంటూరు జిల్లా, తాడేపల్లికి చెందిన ప్రసాద్ అను అతను ది.20.07.2018వ తేది ఉదయం 6 గంటల సమయంలో తనకు ఉన్నటువంటి ఎపి16టిడి2161 నెంబరు గల బైకుపై కామినేని హాస్పటల్ సమీపంలో కానూరు వెళ్ళుటకు రోడ్డును క్రాస్ చేస్తుండగా ఎనికేపాడు వైపుకు వెళ్ళుతున్న ఎపి07డిడి0059 నెంబరు గల కారును నడుపుతున్న పై నిందితుడు అతి వేగంగా అజాగ్రత్తగా కారును నడిపి బైకును డీకొట్టగా కిందపడి ఎడమ కంటిపైన బలమైన రక్తపు గాయం అవ్వడం జరిగింది. ఈ క్రమంలో ప్రసాద్ గారు ఇచ్చిన ఫిర్యదు మేరకు పెనమలూరు పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ జి.గురు ప్రకాశరావు గారు కేసు నమోదు చేసి దార్యప్తుచేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన గుంటూరు జిల్లా, కె.వి.పి కాలనీకి చెందిన షేక్ రెహెమతుల్లా(22)పై కేసు నిరూపించ బడటంతో, 2వ స్పెషల్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ ఎన్.సారధి గారు, ఈ రోజు అనగా ది.17.08.2018న నిందితునకు రూ.500/- జరిమాని విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---